teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 296 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 9 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్ర వ్యాప్తంగా 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం

**రూ.6,280 కోట్ల వ్యయంతో 285 కి.మీలు నిర్మించాం**

**ప్రారంభానికి రానున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



హైదరాబాద్, మార్చ్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రూ.6,280 కోట్ల వ్యయంతో 285 కి.మీ నూతన జాతీయ రహదారులను నిర్మించామని అన్నారు. అయితే, ఆ రహదారుల ప్రారంభానికి రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్డు గురించి

మిగతా 2 లో

## మహిళా శక్తి పథం కింద పలు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

**మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల ప్రారంభం**



హైదరాబాద్, మార్చ్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో మహిళల సమగ్ర వికాసమే ధ్యేయంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా శక్తి పథకం కింద పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఈ క్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశంలోనే

మిగతా 2 లో



# ఎస్ఎల్బీసీలో 15వ రోజుకు రెస్క్యూ ఆపరేషన్

**ఒకే దగ్గర ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు నిర్ధారణ**

**సొరంగంలో దుర్వాసన.. కేరళ క్యాడ్ వర్ డాగ్స్ హెల్ప్**

**11 రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషి**

**సహాయక చర్యలకు అడుగడుగునా ఆటంకాలు**

**త్వరలోనే క్షతగాత్రులను బయటికి తీసుకువస్తాం**

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెల్లడి**







నాగర్ కర్నూలు, మార్చి 08 (తీన్మార్ న్యూస్): శ్రీశైలం ఎడమ గట్టు నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్ఎల్బీసీ వద్ద సొరంగంలో చిక్కుకుపోయిన 8 మందిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ ఆపరేషన్ సహాయక చర్యలు 15వ రోజుకు చేరుకున్నాయి. జాతీయ 11 రెస్క్యూ బృందాలు నిర్విరామంగా గత 14 రోజుల నుండి కృషి చేస్తున్నప్పటికీ ప్రమాదంలో మృతి చెందినట్లుగా భావిస్తున్న ఆ ఎనిమిది మందిని

మిగతా 2 లో



## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక ముందడుగు

02

తాగునీటి సమస్య పరిష్కారానికి కీలక నిర్ణయం

టెండర్లను ఆహ్వానిస్తూ జలమండలి నోటిఫికేషన్ జారీ

## మహిళలపై అసభ్యకర పోస్టులపై ఫోకస్







ట్రోల్ రాయుళ్ళకు మహిళా కమిషన్ వార్నింగ్

ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెట్టితే కఠిన చర్యలు

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద



## మహిళా దినోత్సవం రోజు రూ.కోట్ల ఖర్చుతో ప్రచారం కాదు

ఆచరణలో చూపి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

## చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి శంకుస్థాపన



02

స్వయం సహాయక సంఘాలకు పాఠశాలల బాధ్యతలు

ఎన్నికల్లోనూ 33 శాతం రిజర్వేషను కల్పించే సందర్భం వస్తుంది

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు





## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

**తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం**

హైదరాబాద్, మార్చ్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజాభవన్ లో అఖిలపక్ష ఎంపీల సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 28 అంశాలపై చర్చ జరిగినట్లు భట్టి తెలిపారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హామీలపై చర్చించాం. రాష్ట్రానికి రావాల్సిన అంశాలను కేంద్రం నెరవేర్చాలని కోరుతూ ప్రతిపాదనలు

మిగతా 2 లో

## రైల్వే స్టేషన్‌లలో రద్దీ నియంత్రనకు కీలక నిర్ణయం

**కన్ఫామ్ టికెట్ ప్రయాణికులకే ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతి**

**60 రైల్వే స్టేషన్లలో అమలుకానున్న విధానం**



న్యూ ఢిల్లీ, మార్చ్ 08 (తీన్మార్ న్యూస్): రైల్వే స్టేషన్‌లలో రద్దీని నియంత్రించేందుకు భారత రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కన్ఫామ్ టికెట్ ఉన్న ప్రయాణికులను మాత్రమే ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించనున్నారు. దేశంలో అతిపెద్దవైన 60 రైల్వే స్టేషన్లలో ఈ

మిగతా 2 లో


## ఆరోగ్య శ్రీ కింద "గుండె మార్పిడి" ఆపరేషన్ సక్సెస్

**యువకుడి పునర్జన్మకి నిమ్స్ డాక్టర్లు కృషి**

**ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

హైదరాబాద్, మార్చ్ 08 (తీన్మార్ న్యూస్): ఆరోగ్య శ్రీ కింద చేసిన గుండె మార్పిడి ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని, గుండె జబ్బుతో బాధపడుతున్న యువకుడికి, నిమ్స్ డాక్టర్లు పునర్జన్మను ప్రసాదించారని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

మిగతా 2 లో





## పెండింగ్ నిధులకై రైల్వేశాఖ మంత్రికి రాష్ట్ర మంత్రుల విజ్ఞప్తి

**కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు విన్నపం**

హైదరాబాద్, మార్చ్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ

మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డికి మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ

**ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షలు నిలిపివేయాలి**

**లేఖ ద్వారా సీఎం రేవంత్ కి విజ్ఞప్తి**

హైదరాబాద్, మార్చి 08 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ

మిగతా 2 లో



## అశ్లీలత ఏకంగా ఇళ్లలోకే వచ్చేసింది

**మహిళలపై అఘాయిత్యాలకు రీల్ సన్నివేశాలు కూడా కారణం**

**సోషల్ మీడియా, ఓటీటీ లపై ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు**

హైదరాబాద్, మార్చ్ 08 (తీన్మార్ న్యూస్): సోషల్ మీడియా, ఓటీటీ లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో అట్టహాసంగా

మిగతా 2 లో



## డా. చిలువేలు రాజుకుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం



హన్మకొండ కేయూ, మార్చ్ 08 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ విశ్వవిద్యాలయంలోని చరిత్ర మరియు పర్యాటకరంగం విభాగంలో పనిచేయుచున్న స్విపర్ ఐనటువంటి రమ గారిని ఘనంగా సన్మానించి, నగదు ప్రోచాహకాన్ని కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిస్టరీ అండ్ టూరిజం డిపార్ట్మెంట్ టీచింగ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## బీసీ రాజకీయ చైతన్య సదస్సును జయప్రదం చేయండి.

**బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బీసీ జేఏసీ సమన్వయకర్త సంగెం సూర్యారావు.**




దేవరకద్ర ప్రతినిధి,మార్చ్08(తీన్మార్ న్యూస్) : మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో నేడు జరుగు బిసి రాజకీయ చైతన్య సదస్సును జయప్రదం చేయాలని,ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ జన బాంధవులు అందరూ హాజరై విజయవంతం చేద్దామని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు అన్నారు.బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ బావ జాల వ్యాప్తి బలంగా ఉందని,భవిష్యత్తులో మన ఓటు మనకే వేసుకొని బీసీ రాజ్యాధికారం సాధించుకుందామని ఆయన అన్నారు.ఆదివారనాడు జరుగు బీసీ రాజకీయ సదస్సు కు పెద్ద ఎత్తున బీసీలు అందరూ హాజరు కావాలని దీని ద్వారా మన వాదాన్ని బలంగా వినిపించాలని సూర్యా రావు కోరారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ రాజకీయ చైతన్య సదస్సు ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ లందరూ హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నల్గొండ జిల్లా కన్వీనర్ బొడ్డుపల్లి చంద్రశేఖర్,బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి. శేఖర్, బీసీ సమాజ్ భూత్ పూర్ మండల కన్వీనర్ డి. ఆంజనేయులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కై సమరమే ఉమెన్స్ డే

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్.**



దేవరకద్ర ప్రతినిధి,మార్చి08(తీన్మార్ న్యూస్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే సత్కారాలు,ఉత్సవాలకు పరిమితం కాదు సమానత్వం కై సమరమే ఉమెన్స్ డే అన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అన్నారు.వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా మహా జ్వాల పోరాటం దినం ఆ మహిళ ఉద్యమానికి జర్మనీ దేశానికి చెందిన వీరనారి క్లారా జెట్కిన్ నాయకత్వం వహించారు. 1910 మార్చి 8 నా న్యూయార్క్ లో జరిగిన ఇంటర్నేషనల్ ఉమెన్స కన్వెన్షన్ తమను మనుషులుగా గుర్తించాలని పని గంటలు తగ్గించాలని సుమారు నూట ముప్పై దేశాలను ఆహ్వానించి ఆమె నాయకత్వంలో ఏర్పడిన సమావేశం దినమే ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే అని చెప్పారు.సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సాటి మనిషిగా గౌరవం దక్కడం లేదని,మతాలని మహిళను మనిషిగా గుర్తించలేదు వంటింటి కుందేలుగా మార్చాయి ద్వితీయ శ్రేణి పౌరురాలుగా మార్చాయని ఆయన అన్నారుచట్ట సభలో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సావిత్రి వనజ కుమారి వెంకటేశ్వరమ్మ రాధా మంజుల పుష్ప సంతోష భాగ్య సువర్ణ సునీత కాంచన అర్చన వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**జాన్పహాడ్ గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవం**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పట్టాలు అందజేత**

**కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు**



సూర్యాపేట, మార్చి 08 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుబ్బారావు, మాజీ ఎంపిపి,జెడ్పిటిసి గోపాల్, బుజ్జీ మొతిలాల్ మండల డ్వాక్రా మహిళా గ్రూప్ లీడర్ ఉమాదేవి ని అంగన్వాడీ టీచర్స్ వసుంధర నిర్మల ను సన్మానించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహిణి లకు, అనంతరం కొత్త తండాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు అందచేశారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపిట అని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ కూరపాటి కోటయ్య, బీసీ సెల్ నాగయ్య, యూత్ కాంగ్రెస్ వెచ్చలా శ్రీకాంత్, అంబటి శేషు, మైనారిటి నాయకులు షేక్ బాలసైదా,చంటి మంద సైదులు మల్లేష్ ఉమ, రామావత్ గోపాల కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువలు శిథిలం - పట్టించుకోని పాలకులు

**ఎండుతున్న పంటలను చూస్తూ రైతన్న కన్నీటి రోదన**

**చివరి ఆయకట్టు రైతులకు తప్పని కష్టాలు**

**బీడు భూములుగా మారుతున్న పొలాలు.**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు**

దేవరకద్ర ప్రతినిధి,మార్చి08(తీన్మార్ న్యూస్) : రిజర్వాయర్ రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నాయని,కాల్వవైపు చూస్తే చుక్కనీరు రాని పరిస్థితి ఉందని,చేతికొచ్చే పంట కళ్లేదుటే ఎండిపోతున్నాయని రైతన్న ఆందోళన చెందుతున్నాడని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు కోరారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామం సమీపంలో ఏనుకుంట రిజర్వాయర్ ఆయకట్టు పంట కాలువలు జమ్మూ, పిచ్చి మొక్కలు,సిల్టు,ముళ్ల కంపలు,చెత్తాచెదారం కాలువలో పేరుకపోవడంతో శిథిలావస్థ లో ఉ ఒడడంతో చివరి ఆయకట్టు రైతులకు పంటలు ఎండిపోతున్నాయని మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయకట్టు రైతులతో కలిసి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు గ్రామ పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రధాన కాలువ నుంచి చివరి ఆయకట్టుకు నీరందించే పంట కాలువ లు పూర్తిగా దెబ్బతిన్నాయని కోరారు.లైనింగ్ లేక కోట్ల రూపాయల ప్రజాధనం ఉపయోగించి కాలువను




నిరుపయోగంగా చేశారని తెలిపారు.కాలువల మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని ఆరోపణలు చేశారు.ఆయకట్టు కాలువకు లైనింగ్ మరమ్మతులు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని కోరారు. జిల్లా ఇరిగేషన్ ఉన్నత అధికారులు కాలువలు పరిశీలించి వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆరోపించారు.ఇరిగేషన్ అధికారులు అటువైపు చూడటం లేదని,సమస్య పరిష్కారం వైపు ఆలోచించట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.దుక్కులకు, మందులకు,నాటు ఖర్చులకు ఇప్పటివరకు ఎకరాకు రూ.30వేల వరకు అయిందని, పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టం వాటిలిందని కోరారు.ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి సాగునీటి కష్టాలు తీర్చాలని అన్నారు.లేనియెడల ప్రతి గ్రామం నుండి రైతులను సమీకరించి మండల వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 50 ఏళ్లుగా లయోలా పాఠశాల విద్యను అందించడం అభినందనీయం

**సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

**ఘనంగా లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు**

**మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం**



సూర్యాపేట, మార్చి 08 (తీన్మార్ న్యూస్): 50 ఏళ్లుగా ఎలాంటి వివాదం లేకుండా యాజమాన్యం లయోలా పాఠశాలను నిర్వహించి విద్యను అందించడం అద్భుతమైన విషయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు 1975-2025 బ్యాచుల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. చిన్ననాటి లయోలా పాఠశాలలో చదివిన మిత్రులు కలుసుకొని సంతోషాలు పంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. బాల్యం నాటి మధుర క్షణాలను జ్ఞాపకాలను గుర్తుచేసుకోనేలా ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. లయోలా పాఠశాల ప్రారంభంలో గ్రామీణ ప్రాంతాల్లో డ్రాప్ ఔట్స్ ఎక్కువగా ఉండేవని, మంచి విద్యను అందిస్తూ వివిధ రంగాల్లో ఎంతోమందిని స్థిరపడేలా పాఠశాల యాజమాన్యం చేసిన కృషి ఎనలేనిదన్నారు. విద్య అనేది విజ్ఞానాన్ని, వివేకాన్ని, మనిషిని, మేధావిగా, ఉన్నతమైన వ్యక్తులుగా ఉండేలా దోహదం చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఆయా బ్యాచ్ లకు చెందిన విద్యార్థులు తమ తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మధురమైన క్షణాలను ఆస్వాదించారు. కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ లూయి దాస్, ప్రిన్సిపల్ ఫాదర్ సునీల్, కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాసరావు, రాచర్ల కమలాకర్, లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ కోర్ కమిటీ నాయకులు ఎం, జావీర్ అమల్, జి, కృపారావు, పి, ఆనంద, రావు వెంకట్ రెడ్డి, బానోతు శ్రీధర్, ఎస్, శంకర్,వి, సైదిరెడ్డి, బి, పురుషోత్తం రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సైధి రెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, పూర్వ విద్యార్థులు విద్యార్థిని, విద్యార్థులు వేలాది మంది పాల్గొన్నారు.

## సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

**రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్**

**కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్**

**కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె. లక్ష్మణ్, తదితరులు**



హనుమకొండ జిల్లా, మార్చి 08 (తీన్మార్ న్యూస్): సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతి ని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. శనివారం రోజున కాళోజీ కళాక్షేత్రం హనుమకొండలో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ గారు హాజరై మాట్లాడుతూ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రెస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్






హనుమకొండ జిల్లా, మార్చి 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు శనివారం విచ్చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గం మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటుపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

## ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా, మార్చి 08 (తీన్మార్ న్యూస్): ఈ నెల 10 నుంచి ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం కానుంది. వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే. అయితే ఈ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) ముగిసినందున తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినతుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల 10 (సోమవారం) నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ లో అలాగే మండల స్థాయిలో కూడా యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని, తమ అర్జీలతో ఈ ప్రజావాణిని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## లక్ష్మీనరసింహస్వామి జాతరలో భక్తులకు ఏర్పాట్లు చేయాలి

పరకాల, మార్చి 08 (తీన్మార్ న్యూస్): శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం కొమ్మల జాతర ప్రాంగణ ఆవరణంలో విద్యుత్, తాగునీటి సరఫరా, వైద్యశాఖ, పోలీస్, పంచాయతీ రాజ్, రెవెన్యూ, పారిశుద్ధ్యం, తదితర సంబంధిత శాఖల అధికారులతో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్, తాగునీటి సరఫరా, వైద్యశాఖ, పోలీస్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, పారిశుద్ధ్యం, తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధతో కలిసి పని చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు మంచినీటి వసతి, అత్యవసర సమయాల్లో చికిత్స అందించేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల దర్శనం కోసం అవసరమైన క్యూలైన్లు, ఇతర సదుపాయాలు కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25శాతం రాయితీని వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, మార్చి 08 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ లక్ష్యం మేరకు ఎల్ఆర్ఎస్‌పై మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్‌పై స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ, సంబంధిత శాఖల అధికారులు, ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం తగ్గింపు వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు చేపట్టాలన్నారు. ప్రతి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అదేవిధంగా జిల్లాకు సంబంధించిన హెల్ప్ డెస్క్ సాయిరాం జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సెల్ నెంబర్ 9652123655లో, మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం హెల్ప్ డెస్క్ నెంబర్ 9849302943 లో తొర్రూరు, డోర్నకల్ హెల్ప్ డెస్క్ నెంబర్ 7032796623 మరిపెడకు సంబంధించి 9000941275 నెంబర్లలో సంప్రదించి ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని ఎంపీడీవో ఎంపీఓ లను సందేహాలు సమాచారం కొరకు సంప్రదించగలరని ఈ సందర్భంగా తెలిపారు. మీడియా ద్వారా 2025, మార్చి 31లోపు రెగ్యులరైజే షన్ చార్జీలు చెల్లించిన అభ్యర్థులకు 25శాతం రాయితీ లభిస్తుందని ప్రచారం కల్పించాలన్నారు.

మునిసిపల్ కమీషనర్లు, ఎల్‌టీపీ (లైసెన్సింగ్ సర్వేయర్లు, ప్లానర్లు)లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అవగాహన సమావేశాలు ప్రతి మునిసిపల్, మండల, నిర్వహించాలని ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో ప్రజలకు ఈ సమాచారాన్ని త్వరగా చేరవేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో మాట్లాడి వారి సందేహాలను సంబంధిత అధికారులతో నివృత్తి కలిగించారు.

ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయిరాం జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ మహబూబాబాద్ తొర్రూరు మరిపెడ డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, ల్యాండ్ డెవలపర్స్ ప్లానర్స్ లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవంగా మంత్రి సీతక్కకి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



ములుగు, మార్చి 08 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కేక్ కట్ చెప్పించి వారిని శాలువుతో సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ములుగు జిల్లాకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మరియు మాజీ ఎంపిటిసి గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్, గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, యూత్ నాయకులు మణి చందు, చుంచు కృష్ణ, రాకేష్ మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పాలకవర్గం కాంట్రాక్టర్ వైఖరికి నిరసనగా మత్స్యకారుల ఆందోళన



భూపాలపల్లి, మార్చి 08 (తీన్మార్ న్యూస్): గణప సముద్రం సరస్సు పాలకవర్గం, కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం సాయంత్రం మత్స్య కార్మికులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. శనివారం గణప సముద్రం సరస్సు సొసైటీ పరిధిలోని మత్స్య కార్మికులు దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకవర్గం కాంట్రాక్టర్లు ఒకటై తమ పొట్టగొట్టాలని చూస్తున్నారని చెరువులో గతంలో ఉన్న చేపలను కాంట్రాక్టర్ తమతో పట్టించి అతి తక్కువ ధరకు తరలించేందుకు కుట్ర జరుగుతుందని కార్మికులు ఆరోపించారు. కాంట్రాక్టర్ పాలకవర్గం కనుసనల్లో చెరువులో వేసిన చేప పిల్లలు ఎదగలేదని కేవలం ఏడు నెలల్లో చేపలు పట్టడం సాధ్యం కాదని గతంలో ఉన్న చేపలని వారు తరలించుకూపోయే ప్రయత్నం చేస్తున్నారని మత్స్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వరప్రసాదంగా ఉన్న గణపసముద్రం సరస్సును కాంట్రాక్టర్ కు ధారా దత్తం చేయాలని చూస్తున్నారని. దీంతో వందలాది మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికే 7 నెలలుగా చేపల వేటకు వెళ్లక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం నిర్ణయంతో మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ లు స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు విజ్ఞప్తి చేశారు.

## డీటీఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం

**ప్రజా ఉద్యమాల్లో భాగంగా మహిళా పోరాటాలను కొనసాగించాలి రాజకీయాలలో 50శాతం సమానత్వం కోసం పోరాడాలి:డిటిఎఫ్**




సూర్యాపేట, మార్చి 08 (తీన్మార్ న్యూస్): డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం జిల్లా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షురాలు జాజుల రమణ అధ్యక్షత వహించగా అధ్యాపక జ్వాల సహ సంపాదకురాలు జి కళావతి మాట్లాడుతూ ఈ మహిళా దినోత్సవం శ్రామిక వర్గాల మహిళలని మహిళలు సమిష్టి చైతన్యంతో మహిళల పరంగా వచ్చిన మార్పులన్నీ ఎన్నో పోరాటాల ద్వారా త్యాగాల ద్వారా వచ్చినవే అని అన్నారు. ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలు వివక్షతలు కులపరంగా మతపరంగా వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే సామాజిక సమస్యల పట్ల పోరాడాలని పిలుపునిచ్చారు రాజకీయాలలో 50% సమానత్వం కోసం పోరాడాలని అన్నారు. ఉద్యమాలను నిర్వహించి లింగ వివక్షతకు స్త్రీలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టే విధంగా ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిటిహెచ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి కొచ్చర్ల వేణు, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, పూర్వాధ్యక్షులు దశరథ రామారావు,ఆర్ లింగయ్య ప్రధాన కార్యదర్శి బివి రావు జిల్లా ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి సిహెచ్ సింహాద్రి,రాష్ట్ర కౌన్సిలర్స్ యోగనంద చారి,సిహెచ్ కవిత, యాదగిరి దేవేందర్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## సృష్టికి మూలం స్త్రీ

**మహిళలందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, మార్చి 08 (తీన్మార్ న్యూస్): నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని శాఖలలో గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులందరికి అలాగే జిల్లాలోని మహిళందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు. సృష్టికి మూలం స్త్రీ అని పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందడుగు వేస్తు విజయాలు సాధిస్తు ఉన్నత శిఖరాలకు చేరుతున్నారని వారందరూ స్ఫూర్తి దాయకమన్నారు. తేదీ 10 సోమవారం న కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు

## మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ కేయు, మార్చి 08 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయంలో యువజన కాంగ్రెస్ అలువాల కార్తీక్, గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి కుమార్తె డాక్టర్ నాయిని గోదా రెడ్డి

విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల, అధ్యాపకులు,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు మనం ఈ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. విద్యా, వైద్య రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మీరు చదువుతున్న కాకతీయ యూనివర్సిటీని జిల్లా ఎమ్మెల్యేలం అందరం కలిసికట్టుగా యూనివర్సిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు.రాజకీయాలకు అతీతంగా విద్యా రంగం బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారూ. రాణిరుద్రమ ఏలిన మన జిల్లాలో వారి పోరాట పటిమను ప్రతిబింబించేలా ఆడపిల్లలు చదువుకోవాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం గారు హాస్టల్ డైరెక్టర్ డా. రాజ్ కుమార్, ఈసీ మెంబర్ చిర్ర రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. గజ్జెల మల్లేష్, డా. సురాసి కృష్ణ డా. తీగల ప్రేమ్ చందర్ సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ మట్టెడ కుమార్ మహ్మద్ పాషా యువజన కాంగ్రెస్ నాయకులు సౌరం రాహుల్ వర్ధన్ నెమలి నితిన్ మరియు లేడీస్ హాస్టల్ డైరెక్టర్లు మరియు విద్యార్థులు సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.



## నారాయణ స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు




మిర్యాలగూడ, మార్చి 08 (తీన్మార్ న్యూస్): మిర్యాలగూడ లోని నారాయణ హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ కోహిత మాట్లాడుతూ మహిళ హక్కులు మరియు సమానత్వం కోసం ఎంతో మంది మహిళలు కృషి చేశారని వారి త్యాగ ఫలితాలే ఈరోజు మేము ఈ స్థితిలో ఉండడానికి కారణమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ,పాఠశాలలో పని చేస్తున్న మహిళలను శాలవాలతో సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సైదిరెడ్డి, ఏడి వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్స్ అనూష, శ్వేత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేసుల్లో ఇరుక్కుంటే నష్టమే తప్ప లాభం ఉండదు

**కేసుల్లో ఇరువర్గాలు రాజీ మార్గాన్ని ఎంచుకుంటే మంచిది**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 08 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ప్రసంగించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎన్. విషువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బల్ల మహేందర్, బెంచ్ మెంబర్లు లతీఫ్, ఎస్. నాగరాజు, జి. రాజేందర్, ఎం. సంధ్య, డిప్యూటీ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ శ్రీమతి కే. అక్షయ, జి. ప్రియాంక, న్యాయవాదులు ఆనంద రావు, సుధారాణి, కే.కవిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అన్ని రంగాల్లో సమానత్వం కావాలి

**ప్రొఫెసర్. వి. శోభ రిటైర్డ్ ప్రొఫెసర్**



హనుమకొండ కేయు, మార్చి 08 (తీన్మార్ న్యూస్): శనివారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని "లింగ సమానత్వం-అభివృద్ధి" అనే అంశంపై విస్తృత ఉపన్యాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొఫెసర్.వి. శోభ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో సాధికారత సాధించాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని అందుకు ప్రభుత్వాలు సహకరించాలని తద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. మరీ ముఖ్యంగా మహిళలు ఉన్నత విద్యలో ముందుకు రావడం ద్వారా కుటుంబం సమాజం బలోపేతం అవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పారా ఒలిపిక్స్ లో పతకం సాధించిన రీసెర్చ్ స్కాలర్ డి. రమాదేవిను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్.మామిడి లింగయ్య, డా. చీకటి శ్రీను, డా.బండి శ్రీను, డా.మోహన్ పరిశోధక విద్యార్థులు విభాగం పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉద్యమ ఉద్యమకారులు వేలాదిగా తరలి రావాలి

**ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ ఉద్యమకారులకు పిలుపు**

జగిత్యాల, మార్చి 08 (తీన్మార్ న్యూస్): జగిత్యాల జిల్లా ఉద్యమకారులందరు మిలియన్ మార్చ్ స్ఫూర్తిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం. సంక్షేమం కోసం. ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం తేదీ 09.03.2025 ఆదివారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ట్యాంక్ బ్యాండ్ కు ఉద్యమ ఉద్యమకారులు వేలాదిగా తరలి రావాలాని పిలుపునివ్వడం జరిగింది, ఇందులో భాగంగా వైస్ చెర్మన్ రాగుల రాజు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ కోరారు, ఈరోజు జరగబోయే మిలియన్ మార్చ్ ను వేలాది ఉద్యమ కారులు తరలి వచ్చి జయప్రదం చేయాలిని కోరారు ఈ కార్యక్రమంలో జవ్వాజి శంకర్ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా జిల్లా చైర్మన్, వైస్ చెర్మన్ రాగుల రాజు, ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి నియోజక వర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్ కాయితి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

## కె. శిరీష జిల్లా సంక్షేమ అధికారిణి

ములుగు జిల్లా, మార్చి 08 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశాల మేరకు ఆదివారం రోజున ములుగు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం 10.00 గంటలకు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యం లో జిల్లా స్థాయి లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్. ధనసరి అనసూయ ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలో గత రెండు రోజులుగా నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచినవారికి ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాలో వివిధ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు కూడా మంత్రి, జిల్లా కలెక్టర్ ల చేతుల మీదుగా అవార్డులను అందించడం జరుగుతుందని అన్నారు. మన ములుగు జిల్లాలోని మహిళా ఉద్యోగులు మరియు మహిళలు అందరూ పెద్దఎత్తున ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# శానిటేషన్ కార్మికులను సన్మానించిన కేతిడి దీపక్ రెడ్డి



హనుమకొండ, మార్చి 08 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా జాతీయ దినోత్సవం సందర్భంగా హన్మకొండ 59వ డివిజన్ లో జిల్లా కమ్యునికేషన్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా మున్సిపల్ కార్మికులను కేతిడి దీపక్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 59 వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు తేళ్ల సుగుణ కిషోర్ పార్టీ శ్రేణులు అమిత్ కుమార్ శిరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ నిధులకై రైల్వేశాఖ మంత్రికి రాష్ట్ర మంత్రుల విజ్ఞప్తి



మొదటి పేజీ తరువాయి

కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్ లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్ట్, టెక్స్టైల్ ఇండస్ట్రీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్టు కావ్య చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ

మొదటి పేజీ తరువాయి

పూర్తిగా జరిగే వరకు అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున అందులో చట్టం చేస్తామని హామీ ఇచ్చారు. మళ్లీ గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్ష ఫలితాలు విడుదల విడుదల చేస్తామని టీజీపీఎస్సీ ప్రకటన చేసింది. ఎస్సీలకు మరోసారి అన్యాయం జరుగుతుంది" అని లేఖలో మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఇంతకుముందు 11 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేయడం వలన మేము ఎన్ని పోస్టులు నష్టపోయామో మీకు తెలుసు. దయ చేసి ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యే వరకు అన్ని పోటీ పరీక్షలను నిలిపివేయండి అంటూ లేఖలో మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.



# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

## నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ జిల్లా, మార్చి 08 (తీన్మార్ న్యూస్): మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాలన్ శనివారం జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడమే కాకుండా పిల్లలను కిశోర బాలికలను కూడా ముందుకెళ్లేలా కార్యక్రమంలో చేపట్టాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లక్ష మంది మహిళలతో పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం నిర్వహించి, మహిళలకు కానుకగా కొన్ని పథకాలు స్వీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చెప్పడం జరిగిందని అందులో భాగంగానే బస్సు సిలిండరు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు మరియు మహిళలకు ఇండ్లు నిర్మించుకొనుటకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మహిళా శక్తి పథకాన్ని శ్రీకారం చుట్టి మహిళలను కోటీశ్వరులుగా చేయడమమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. 600 ఆర్టిసి బస్సుల్లో 150 ఆర్టిసి బస్సులను మహిళ సంఘాలకు నిర్వహణకు అప్పజెప్పడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మానవునిగా ఆలోచిస్తే మహిళా పురుష లింగ అసమానత్వం ఉండదని, మహిళల పట్ల సభ్య ప్రవర్తన జరగదని కలెక్టర్ అన్నారు. భారత రాజ్యాంగంలో లింగ సమానత్వాన్ని ప్రాథమిక విధిగా చేర్చి తీసుకొని పలు చట్టాలు రూపొందించారన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. వరంగల్ జిల్లాలో మంచి పర్యావరణ ఉందని, మంత్రివర్యులు, ఎక్కువమంది ప్రజాప్రతినిధులు మహిళలు ఉన్నారని, వరంగల్ జిల్లాలో 60 శాతంకు పైగా మంది ఉద్యోగులున్నారన్నారు. సానుకూలతను పెంచుతూ ప్రతికూలతను తగ్గిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడు అందిస్తూ ముందుకెళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ సంవత్సర మహిళ దినోత్సవ అంశమైన ఎక్సెలరేట్ యాక్షన్ టు వర్డ్స్ వుమెన్ అండ్ యాంగ్ చిల్డ్రన్ (మహిళలు మరియు చిన్న పిల్లలపై చర్యను వేగవంతం చేయండి) ను దృష్టిలో ఉంచుకుని సమాజం మరియు ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం మనం మనల్ని మనం అంకితం చేసుకుందామని కలెక్టర్ పిలుపునిచ్చారు. పిల్లలకు విద్యాపరంగా ఉన్నతమైన విద్య అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ఆరోగ్యపరంగా మహిళలతోపాటు గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహార అందించి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళుతుందన్నారు. సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవుతుందని వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు షాలువలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన మహిళలకు జ్ఞాపికాలు, ప్రశంసా పత్రాలు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు అందించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడి లచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు మేయర్, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు అధికారులు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో, స్థానిక కార్పొరేటర్లు సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ వసుధ, సిడిపిఓలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్లు అధికారులు తదితరులు సంతకాలు చేశారు.

# యూజీసీ నూతన ముసాయిద, బిల్లు స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేవే




## కేయు ప్రొఫెసర్ వై వెంకయ్య


వరంగల్, మార్చి 08 (తీన్మార్ న్యూస్): శనివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ కౌన్సిల్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన యు జి సి నూతన ముసాయిదా, బిల్లు యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మొత్తం కూడా కాషాయకరిస్తూ పాఠ్యాంశాలను మారుస్తూ చరిత్రని వక్రీకరిస్తు విద్యారంగాన్ని అశాస్త్రీయం వైపు తీసుకెళ్లడానికి కేంద్రలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ ఎంఎన్సీ విద్య సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తుందన్నారు .ఈ దేశంలో విద్య పేద వర్గాలకు అందని ద్రాక్షల మారింది అన్నారు. పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ పి నాగరాజు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల కనీసం శిత్తశుద్ధి కూడా లేదన్నారు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదంటేనే ఈ ప్రభుత్వానికి విద్యారంగం మీద ఉన్న బాధ్యత ఏంటో అర్థమవుతుందన్నారు రాష్ట్రంలో 7000 కోట్లకు పైగా రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నాయన్నారు దీనివల్ల విద్యా అభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు 4 ప్రైవేట్ యూనివర్సిటీలకు జెట్ స్పీడ్ లో అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలకు వీసీ లను నియమించకుండా యూనివర్సిటీ అభివృద్ధిని కుంటుపరుస్తుందన్నారు తక్షణమే రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని అలాగే యూనివర్సిటీలకు వీసీ లను నియమించాలని డిమాండ్ చేశారు . ఈ కౌన్సిల్ లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు పిడిఎస్యూ మాజీ సహాయక కార్యదర్శి బండి కోటేశ్వర్ మాట్లాడారు ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా గుర్రం అజయ్ మరి మహేష్ కోశాధికారిగా పవన్ ఉపాధ్యక్షునిగా సుమంత్ సహాయక కార్యదర్శిగా సందీప్ కమిటీ సభ్యులుగా ఉడత గణేష్ శ్రీను అనిల్ రాజేష్ శ్రీనివాస్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, తిరుపతి

## మహిళలు హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడాలి: ఎం. రమ




హన్మకొండ, మార్చి 08 (తీన్మార్ న్యూస్): మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి అన్నారు. శనివారం డీవైఎఫ్ఐ, ఐద్వా హన్మకొండ సౌత్ మండలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంబరాజు శ్వేతా అధ్యక్షతన సుబేదారి కాలక్టర్ ఆఫీస్ నుంచి అర్ఈసీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విజ్ఞానకేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా దొగ్గేల తిరుపతి హాజరై మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా అవి ప్రభుత్వాలకు చుట్టాలుగా కాకుండా మహిళల రక్షణ కోసం ఉపయోగపడాలన్నారు. ప్రతీ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ రోజున మహిళల హక్కులు, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష- లింగ సమానత్వంపై చర్చలు, వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలు మొదలైన అనేక అంశాలపై సమాజం దృష్టికి తీసుకు రావడానికి ఇది ఒక సందర్భం అన్నారు. అనంతరం ఐద్వా హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రమ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాది లో, ఇప్పటికి వెనకబడి ఉన్నారన్నారు. రక్తహీనతతో, పౌష్టికాహారా లోపం తో బాధపడుతూన్నారని అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని అన్నారు. మోడీ ప్రభుత్వం మనుధర్మన్నీ తీసుకువచ్చి మహిళలను మళ్ళీ వంటగదికే పరిమితం చేయాలని చేస్తుందన్నారు. కాబట్టి మహిళలు ఒక సవిత్రిబాయ్ పూలే ఆశయాలు, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తో పోరాటాలు చేస్తేనే మహిళలు హక్కులు సాదించుకోగలరని అన్నారు. అలాగే డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ మాట్లాడుతూ రాజ్యాంగం లోచట్టం ముందు అందరూ సామానులే కానీ మహిళలు విద్య, ఉపాధి, రాజకీయంగా, సామాజికంగా ఎక్కడ సమానంగా లేరన్నారు. మార్చి 8 ని మహిళలు వారి హక్కులను సాదించుకుంటు పండుగ చేసుకోవాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలందరిని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తార, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఒరుగంటి సాంబయ్య, టిజిఎస్ జిల్లా అధ్యక్షులు పల్లకొండ శ్రీకాంథ్, రమేష్, ఉమారణి, యువన్, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో చికిత్స పొందుతూ

# మామ మృతి

## తట్టుకోలేక కోడలు గుండెపోటుతో మరణం

**మెదక్, మార్చి 8:** మెదక్ జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ వ్యక్తి మృతి చెందగా.. అతడి మరణం తట్టుకోలేక మృతుడి కోడలు గుండెపోటుతో చనిపోయింది. మామ, కోడళ్ల మృతితో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా చేగుంట మండలం మక్కరాజుపేటకు చెందిన పోచయ్యకు ఇటీవల ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పోచయ్య చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.పోచయ్య మృతిని అతడి కోడలు సుమలత తట్టుకోలేకపోయింది. మామ మరణించాడన్న బాధలో తీవ్ర ఒత్తిడికి గురి కావడంతో హార్ట్ ఎటాక్ వచ్చి సుమలత కూడా చనిపోయింది. గంటల వ్యవధిలోనే మామ, కోడళ్లు మృతి చెండటంతో పోచయ్య కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందటంతో మక్కరాజుపేట గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం

## బలవన్మరణానికి పాల్పడిన వరుడు

## శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబం

జగిత్యాల, మార్చి 8: పెళ్లితో కళకళలాడాల్సి ఇళ్లు కాస్త బంధువుల రోదనలతో నిండిపోయింది. పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పచ్చని పందిరిలో అంగరంగ వైభవంగా జరగాల్సి పెళ్లి.. వరుడి ఆత్మహత్యతో బంధువుల రోదనలతో మునిగిపోయింది. అప్పటి వరకు ఆనందంగా గడిపిన ఆ కుటుంబం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. జగిత్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన అందరినీ కలిచివేస్తోంది. వెల్లుల్ల గ్రామానికి చెందిన కిరణ్‌కు వారం క్రితమే నిశ్చితార్థం జరిగింది. ఆదివారం ఉదయం పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లికి అన్ని కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. రెండు మూడు రోజుల క్రితమే కిరణ్ ఫోటో షూట్‌కు కూడా వెళ్లాడు. అంతాబాగానే ఉందనుకున్న సమయంలో మరో 24 గంటల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు కిరణ్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అమ్మాయి తరపు, అబ్బాయి తరపు అంతా బాగానే ఉందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. అయితే కిరణ్‌ను ఎవరైనా ఎగతాలి చేశారా లేక ఇంకేదైనా కారణమా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. వరుడి బలవన్మరణంతో రెండు కుటుంబాల్లో కూడా విషాదఛాయలు అలముకున్నాయి. మరికొద్దిగంటల్లో పెళ్లిపీటలపై కూర్చోవాల్సిన వరుడు కిరణ్ ఇలా సూసైడ్ చేసుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్


**కాలిఫోర్నియా,మార్చి 8 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిపాలయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ జాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ)పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు.

# ఢిల్లీ మహిళలకు సర్కారు శుభవార్త




**న్యూఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మహిళా సమృద్ధి యోజనను త్వరలోనే అమలు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పేర్కొన్నారు. ఇందులో భాగంగా అర్హులైన మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఇందుకు సంబంధించి రూ.5100 కోట్లను కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. "ఎన్నికల మేనిఫెస్టో హామీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సాయం పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు తన నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా పేర్కొన్నారు. ఇందులో అశీష్ సూద్, పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు కూడా ఉన్నారని చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదు కేసం ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. దిల్లీ మహిళలకు ఆర్థిక సాయం పథకం ఆమోదం పొందిన విషయాన్ని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా వెల్లడించారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామని భాజపా ప్రచారం చేసింది. ఆమ్‌ఆద్మీ పార్టీ నెలకు రూ.2100 ఇస్తామని చెప్పగా.. భాజపా మాత్రం మరో నాలుగు వందలు పెంచింది. దీంతోపాటు పలు వ్యూహాలతో ముందుకెళ్లిన కాషాయ పార్టీ.. 70 అసెంబ్లీ స్థానాలకు గాను 48చోట్ల విజయం సాధించి అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం
# పనిచేస్తున్న వారిని ఫిల్టర్ చేయాలి
### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**అహ్మదాబాద్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో ఉంటూ భాజపా కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేతలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మన బాధ్యతలు నెరవేర్చేంత వరకు అధికారం ఇవ్వమని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో రాహుల్ ఈ విధంగా మాట్లాడారు. తమ పార్టీ బాధ్యతలు నెరవేర్చే వరకు రాష్ట్ర ప్రజలు తమకు ఓటు వేయరని రాహుల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా భాజపా అందించిన పాలన విఫలమైందని.. గుజరాత్ ప్రజలు కొత్త విజన్ కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఆశించిన విధంగా రాష్ట్రం ప్రగతి సాధించడం లేదని, కాంగ్రెస్ కూడా అందుకు సరైన మార్గాన్ని చూపించలేకపోతోందని అభిప్రాయపడ్డారు. "గుజరాత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో రెండు రకాలున్నారు. నిజాయతీగా పనిచేస్తూ ప్రజలను గౌరవిస్తూ, వారి కోసం పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాన్ని తమ గుండెల్లో పెట్టుకునేవారు ఒకరు. రెండో రకానికి వస్తే.. ప్రజలతో సంబంధాలు కొనసాగించకుండా వారితో దూరంగా ఉండటమే కాకుండా గౌరవం కూడా ఇవ్వరు. ఇందులో సగం మంది భాజపాతో ఉన్నారు" అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## భారత్‌పై కుమ్మక్కై..
# చైనా, పాక్ సంబంధాలపై ఆర్మీ చీఫ్



**న్యూఢిల్లీ :** చైనా, పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి మధ్య ఉన్న కుట్రపూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాలన్నారు. ఈమేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. "వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశాతంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే.. చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధ ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్నకొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ద్వివేది వెల్లడించారు. ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యటకం పెరిగిందన్నారు.

## కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్..?



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అప్పటి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ.. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

## కన్నడ నటి రన్యారావు శరీరంపై
# గాయాలున్నాయ్ : డీఆర్ఐ



**న్యూఢిల్లీ :** బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టైన నటి రన్యారావు వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. కేసు విచారణలో భాగంగా నిందితురాలు గురించి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ సంచలన విషయాలు బయటపెట్టింది. రన్యారావు శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. రన్యారావు.. వీఐపీ ప్రోటోకాల్స్‌ను దుర్వినియోగం చేస్తూ ఓ సిండికేట్ ముఠా బంగారం దందాలో భాగమైనట్లు గుర్తించామని డీఆర్ఐ తెలిపింది. ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. అయితే దుబాయ్‌కి వెళ్లడానికి చాలా కాలం ముందే తనకు ఈ గాయాలు అయ్యాయని నటి ఏజెన్సీకి తెలియజేసింది. దీంతో అవసరమైన వైద్య సాయం అందించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. నిందితురాలు దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరించడం లేదని డీఆర్ఐ కోర్టుకు తెలియజేసింది. శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టగానే న్యాయమూర్తి ముందు నటి కంటతడి పెట్టుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉండగా..ఈ కేసుకు సంబంధించి మూడు రోజులపాటు విచారించేందుకు డీఆర్ఐకు అనుమతిస్తూ సంబంధిత న్యాయస్థానం శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. రన్యారావు నుంచి డీఆర్ఐ అధికారులు ఇప్పటికే 14.2 కిలోల బంగారు బిస్కెట్లు, సుమారు రూ.2.06 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.2.67 కోట్ల నగదు జప్తు చేసుకున్నారు. గత ఆరు నెలల్లో ఆమె 27 సార్లు దుబాయ్‌కు వెళ్లి వచ్చిందని, దాంతోపాటు సౌదీ అరేబియా, అమెరికా, పశ్చిమాసియా, ఐరోపా దేశాలకూ ఆమె ప్రయాణించినట్లు డీఆర్ఐ అధికారులు తాజా విచారణలో గుర్తించారు. మరోవైపు సంఘవిద్రోహ శక్తులతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని ప్రాథమిక విచారణలో గుర్తించిన అధికారులు ఆ దిశగానూ విచారిస్తున్నారు. కాగా బెయిలు కోసం ప్రత్యేక న్యాయస్థానంలో రన్యారావు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

## సుంకాలు తగ్గించడానికి భారత్ అంగీకారం : ట్రంప్



అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించిందని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్ అత్యధికంగా సుంకాలు వసూలుచేస్తోందని.. ఆ దేశంలో ఏవీ విక్రయించడానికి వీలు లేనంత భారంగా అవి ఉన్నాయన్నారు. ఈ అంశాన్ని లేవనెత్తడం..భారత్ చర్యలను తాము బహిరంగ పరచడం వల్ల సుంకాలను తగ్గించడానికి ఆ దేశం అంగీకరించిందని తెలిపారు. వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు మరోసారి సుంకాల అంశాన్ని ప్రస్తావించారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా త్వరలో భారత్‌లో అడుగుపెట్టనుంది. ప్రస్తుతం భారత్ కార్ల దిగుమతిపై 110శాతం సుంకాలు విధిస్తోంది. ఈ విషయంపై ఎలాన్ మస్క్ ఇప్పటికే పలుమార్లు భారత్‌పై బహిరంగానే విమర్శలు చేశాడు. ప్రపంచంలోనే కార్లపై అత్యధిక సుంకాలు విధించే దేశంగా అభివర్ణించాడు. తన సంస్థను సుంకాలు లేకుండా భారత్‌లో ప్రవేశపెట్టడానికి మస్క్ అనేక ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. ఈ క్రమంలోనే అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా ఆ దేశంతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. అయితే భారత్ మాత్రం తక్షణమే సుంకాలను పూర్తిగా తొలగించే విషయంలో ఆచితూచి స్పందిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### రష్యావి వద్దు.. భారత్ మా ఆయుధాలు కొనాలి..

భారత్ ఆయుధాల కోసం రష్యాపై ఆధారపడడాన్ని మానుకోవాలని యూఎస్ వాణిజ్యమంత్రి హెూవార్డ్ లుట్నిక్ అన్నారు. అప్పుడే భారత్, అమెరికా సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా అధునాతన అమెరికన్ రక్షణ వ్యవస్థలను అందించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని అన్నారు. యూఎస్ డాలర్‌ను భర్తీ చేయడానికి కొత్త కరెన్సీ కోసం బ్రిక్స్ యత్నిస్తే ఇరుదేశాల సంబంధాలు దెబ్బతింటాయని వ్యాఖ్యానించారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు న్యాయంగా ఉండాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే తమతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి అమెరికన్ దిగుమతులపై సుంకాలను తగ్గించాలని న్యూఢిల్లీని కోరారు. భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. భారత్‌ను అధిక సుంకాల దేశంగా అభివర్ణిస్తూ.. తమ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్ చైనాలపై విధించే సుంకాలు.. అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై భాతర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను అధిగమించడానికి బహుళ రంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) కింద అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని పేర్కొంది.

## కర్ణాటకలో విదేశీ పర్యటకులపై దాడి ఘటన.. ఒకరి మృతి



**బెంగళూరు:** కర్ణాటకలోని గంగావతి ప్రాంతంలో ఇతర రాష్ట్రాలు, విదేశాలకు చెందిన పర్యటకులపై గురువారం అర్ధరాత్రి దుండగులు దాడి చేసిన విషయం తెలిసిందే. కాలువలో గల్లంతైన ఒడిశాకు చెందిన బిబాస్ (42) అనే వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఇజ్రాయెల్‌కు చెందిన ఓ యువతి, మరో మహిళపై ముగ్గురు దుండగులు దాడి చేయడమే కాకుండా.. సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు బాధితులు కొప్పల్ పోలీసు సూపరింటెండెంట్ రామ్ ఎల్ అరసిద్దికి ఫిర్యాదు చేసినట్లు స్థానిక మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి. నిందితుల కోసం గాలింపుచర్యలు కొనసాగుతున్నాయని.. త్వరలో వారిని అరెస్ట్ చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

# మోదీ ఖాతా నుంచి మహిళల పోస్టులు



**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారీశక్తికి వందనం అంటూ దేశంలోని మహిళలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ అభివృద్ధి పథకాల ద్వారా ఎన్డీయే ప్రభుత్వం మహిళా సాధికారికతకు కృషి చేస్తోందని ఈసందర్భంగా వెల్లడించారు. ఈరోజు తన సోషల్ మీడియా ఖాతాలను మహిళలే నిర్వహిస్తున్నారని తెలిపారు. దానికి తగట్టుగానే మోదీ ఎక్స్ ఖాతా నుంచి చెస్ క్రీడాకారిణి ఆర్.వైశాలి వరుస పోస్టులు పెట్టారు. "నేను వైశాలి. మహిళా దినోత్సవం రోజున ప్రధాని మోదీ సోషల్ మీడియా ఖాతా నుంచి నేను పోస్టు చేయడం ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది. నేనొక చెస్ ప్లేయర్. ఎన్నో టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా అనిపిస్తుంటుంది. ఆరో ఏట నుంచి నేను చెస్ ఆడుతున్నాను. అది నాకొక ఉత్తేజకరమైన ప్రయాణం. మీరు ఎంచుకున్న మార్గంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా మీ కలలు సాకారం చేసుకోవడానికి ముందుకుసా గండి. ఆడపిల్లలకు అండగా నిలవాలని తల్లిదండ్రులు, తోబుట్టువులను ఈసందర్భంగా కోరుతున్నాను. వారి సామర్థ్యంపై నమ్మకం ఉంచండి. వారు అద్భుతాలు చేయగలరు. నా అదృష్టంకొద్దీ నా తల్లిదండ్రులు, సోదరుడు (భారత గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద) అండగా ఉన్నారు. నా సోదరుడితో ప్రత్యేక అనుబంధం ఉంది" అని రాసుకొచ్చారు. తర్వాత న్యూక్లియర్, స్పేస్ సైంటిస్టులు అయిన ఎలినా మిశ్రా, శిల్పి సోనీ.. మోదీ ఖాతా నుంచి పోస్టులు పెట్టారు. భారతదేశం సైన్స్ పరిశోధనలకు అత్యంత అనుకూలమైన ప్రదేశమన్నారు. మరింత ఎక్కుమంది మహిళలు ఈ రంగాన్ని ఎంచుకోవాలని కోరారు.

### నేను అనితా దేవిని..

నలందా జిల్లాకు చెందిన అనితాదేవి ప్రధాని ఖాతా నుంచి తన విజయాలు వెల్లడించారు. "నేను జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. నా కాళ్ల మీద నిలబడి, సొంతంగా ఏదైనా సాధించాలనే తపన ఉండేది. 2016లో ఆ దిశగా అడుగేశాను. అప్పుడే స్టార్టప్‌లపై క్రేజ్ పెరుగుతోంది. నేను కూడా మాదోపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌ను ప్రారంభించాను. నాతో కలిసి పనిచేసిన మహిళలు స్వయంసమృద్ధి సాధించడం నాకు అత్యంత సంతోషాన్ని ఇచ్చింది. వారి కుటుంబాలు బాగుపడటం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఆర్థిక స్వాతంత్ర్యం మహిళలకు గౌరవాన్ని ఇస్తుందని నా నమ్మకం. మీరు అంకిత భావం, కృషితో ముందుకు సాగాలని బలంగా అనుకుంటే ఏ శక్తి మిమ్మల్ని ఆపలేదు" అంటూ తన స్టోరీ వెల్లడించారు. తర్వాత ఫ్రాంటియర్ మార్కెట్ సీఈఓ అజైతా షా, డాక్టర్ అంజలీ అగర్వాల్ కూడా తమ ప్రయాణం గురించి వెల్లడించారు.




# ట్రంప్ క్యాబినెట్ మీటింగ్..
## మస్క్, రూబియోల మధ్య వాగ్వాదం..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో.. ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లు గొడవ పడినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా సంస్థలు కథనాలు వెల్లడిస్తున్నాయి. కథనాల ప్రకారం.. అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖను ట్రంప్ ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఈ శాఖ వృథా ఖర్చులను తగ్గించేందుకు, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా భారీగా ఉద్యోగులను తొలగిస్తుంది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలపై చర్చించేందుకు ట్రంప్ అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. అందులో డోజ్ బాధ్యతలు నిర్వహిస్తున్న మస్క్, విదేశాంగ మంత్రి రూబియోలు సైతం పాల్గొన్నారు. ఆ సమయంలో మస్క్ మాట్లాడుతూ.. రూబియో ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించలేదని, తాను మాత్రం పనిచేయని వారిని తొలగిస్తున్నానన్నారు. దీనిపై రూబియో మాట్లాడుతూ.. "ఇప్పటికే 1500 మంది ఉద్యోగులు ముందే పదవీ విరమణ చేశారు. నేను తొలగించాలంటే వారిని మళ్లీ విధుల్లోకి తీసుకొని తొలగించాల్సి వస్తుంది" అని వ్యంగ్యంగా సమాధానమిచ్చినట్లు సమాచారం.

### స్పందించిన ట్రంప్..


ఇక, ఈ కథనాలపై ఓవల్ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ స్పందించారు. 'ఘర్షణ లాంటిది ఏం లేదు. నేను అక్కడే ఉన్నా. మస్క్ రూబియోతో కలిసిపోయాడు. వారిద్దరూ అద్భుతంగా పని చేస్తున్నారు' అని ట్రంప్ బదులిచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ వ్యయాలను కట్టడి చేయడం కోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీని ఏర్పాటుచేశారు. దీని పగ్గాలను మస్క్‌కు అప్పగించారు. ఇందులోభాగంగా వేల మంది ఫెడరల్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను తొలగించేందుకు మస్క్ సిఫార్సు చేస్తున్నారు. తాను సిబ్బందిని తగ్గించడంతోపాటు.. బాగా పని చేసేవారిని ఉన్నత స్థానాలకు తీసుకొస్తానని చెప్పారు. పలువురు నిపుణులు, డెమోక్రాట్లు మస్క్ చర్యలు సరైనవి కావని విమర్శలు గుప్పిస్తుండగా ట్రంప్ వాటిని ఖండిస్తూ వస్తున్నారు.



## 36 మందికి వలపు వల విసిరి..
# 'ఫ్లాట్ల' టోపీ పెట్టిన కిలేడీ

**చైనా :** ప్రేమ పేరుతో వలపు వల విసిరి 36 మందిని బురిడీ కొట్టించిందో కిలేడీ. లోన్ పెట్టించి మరి, వారితో ఫ్లాట్లు కొనిపించి జాడ లేకుండా పోయింది. రియల్ ఎస్టేట్ రంగంలోని ఈతరహా మోసం చైనాలో వెలుగుచూసింది. మీడియా కథనాల ప్రకారం.. లియుజియా అనే మహిళ డేటింగ్ పేరిట పలువురు యువకులను ట్రాప్‌లోకి దింపింది. తనది హునాన్ ప్రావిన్స్ అని, షెన్‌జెన్‌లోని ఎలక్ట్రిక్ కామర్స్ కంపెనీలో పనిచేస్తున్నానని మభ్యపెట్టింది. ఆ మాటలు నమ్మిన యువకులు ఒకరి తెలియకుండా మరొకరు ఆమెతో ప్రేమలో పడ్డారు. అప్పుడే ఆమె వారికి ఒక షరతు విధించింది. రిలేషన్ స్టార్ట్ చేయాలన్నా, యువకుడి తల్లిదండ్రులను కలవాలన్నా ముందు ఒక ఇల్లు కొనాలని చెప్పింది. అందుకు తాను కూడా ఆర్థిక సహాయం చేస్తానని నమ్మబలికింది. ఆమె బాధ్యతాయుత ప్రవర్తనకు ముగ్ధులైన యువకులు ఆమె చెప్పినట్టుగా హుయ్‌జౌ, గాంగ్‌డాంగ్ ప్రాంతాల్లో ఇళ్లు కొనుగోలు చేశారు. ఇక తర్వాత నుంచి ఆమె అసలు స్వరూపం బయటపడింది. పొడిపొడిగా మాట్లాడటం మొదలుపెట్టి.. తర్వాత ఫోన్‌లో అందుబాటులోకి రావడమే మానేసింది. ఇలా ఆమె చేతిలో 36 మంది మోసపోయారు. తాము ప్రేమించింది ఒకే అమ్మాయినని తెలిసి కంగుతిన్నారు. కొద్ది రోజుల ప్రేమతోనే అప్పులపాలై.. చివరకు ఈఎంఐలు కట్టలేక వాపోతున్నారు. ఫ్లాట్లు అమ్మడం కోసం రియల్ ఎస్టేట్‌కు చెందిన సంస్థ వేసిన కుట్రలో తాము బలైపోయామని లబోదిబోమంటున్నారు.

## జోర్డాన్ సైనికుల కాల్పుల్లో మరణించిన
## కేరళవాసి జాబ్ స్కామ్ బాధితుడు



**న్యూఢిల్లీ :** గత నెలలో అక్రమంగా ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుండగా జోర్డాన్-ఇజ్రాయె ల్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో కేరళవాసి థామస్ గాబ్రియెల్ (47) మృతి చెందిన విషయం తెలిసిందే. దర్యాప్తులో అతడికి సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చా యి. అతడు ఒక జాబ్‌స్కామ్ బాధితు డని.. నెలకు రూ.3.5 లక్షల జీతం వస్తుందని ఆశ చూపి గాబ్రియెల్‌ను, అతడి బంధువు ఎడిసన్ ఛార్లెస్‌ను ఓ ఏజెంట్ జోర్డాన్‌కు తీసుకెళ్లినట్లు అధికారులు పేర్కొన్నారు. అంతకుముందు వారిరువురూ ఆటో నడుపుతూ.. వారి కుటుంబాలను పోషించుకునేవారని అన్నారు. భారత్ నుంచి బయలుదేరే ముందు వారు ఏజెంట్‌కు రూ.2,10,000 చెల్లించినట్లు అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 10న టూరిస్ట్ వీసాపై జోర్డాన్‌కు చేరుకున్న తర్వాత అదనంగా మరో రూ.52వేలు ఇచ్చారని.. అయితే అక్కడ ఉద్యోగాలు లేవని.. సరిహద్దు దాటి ఇజ్రాయెల్‌లోకి ప్రవేశిస్తే ఉపాధి దొరుకుతుందని చెప్పి ఏజెంట్లు వారిని అక్రమ చొరబాటుకు ప్రోత్సహించినట్లు గుర్తించామన్నారు. ఈక్రమంలోనే వారు అక్రమంగా ఇజ్రాయెల్‌లోకి ప్రవేశిస్తుండగా సైనికులు కాల్పులు జరపడంతో గాబ్రియెల్ మృతిచెందగా.. అతడి బంధువు ఎడిసన్ ఛార్లెస్‌కు గాయాలైనట్లు తెలిపారు. జోర్డాన్-ఇజ్రాయెల్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో కేరళవాసి థామస్ గాబ్రియెల్ మృతి చెందారు. ఈమేరకు జోర్డాన్‌లోని భారత రాయబార కార్యాలయం నుంచి తమకు సమాచారం అందిందని గాబ్రియెల్ కుటుంబసభ్యులు తెలిపారు.

# నేడు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్





■ న్యూజిలాండ్, భారత్ జట్ల మధ్య ఫైనల్ ■ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన భారత్ ■ టీమిండియాకు 37 ఏళ్ల రికార్డు బ్రేక్ ఛాన్స్ ■ న్యూజిలాండ్ పై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్న టీమిండియా ■ అద్భుతమైన ఫామ్ లో భారత కీలక ఆటగాళ్లు ■ విజయాలతో స్వారీ చేస్తున్న ఇండియా ■ ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడోసారి ఫైనల్‌లోకి అడుగు

నేడు దుబాయ్‌లో జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో అజేయ భారత్ బలమైన న్యూజిలాండ్‌తో తలపడనుంది. 8 జట్లు పాల్గొనే ఈ మెగా ఈవెంట్ దాదాపు 8 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కొత్త విజేతను పొందనుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ చేతిలో ఓడిపోయిన భారత్ వరుసగా రెండోసారి టైటిల్ గెలవలేకపోయింది. ఇదిలా ఉండగా, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరుకోవడం భారత్ వరుసగా మూడోసారి, ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా ఇది నిలిచింది. రోహిత్ శర్మ, అతని బృందం ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించగలిగితే, టీం ఇండియా చరిత్ర సృష్టిస్తుంది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఇరుజట్ల మునుపటి మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో గెలిచింది. వరుసగా 3 విజయాలతో గ్రూప్ ఏలో అగ్రస్థానంలో నిలిచింది. సెమీఫైనల్లో వన్డే ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి భారత్ టైటిల్ మ్యాచ్‌కు చేరుకుంది. మరోవైపు, న్యూజిలాండ్ కరాచీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆతిథ్య పాకిస్థాన్‌పై విజయంతో తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత, వారు వరుసగా బంగ్లాదేశ్ విజయం, భారత జట్టుపై ఓటమిని ఎదుర్కొంది. సెమీ-ఫైనల్స్‌లో, బ్లాక్‌క్యాప్స్ దక్షిణాఫ్రికాను 50 పరుగుల తేడాతో ఓడించి, భారత్‌తో జరిగే టోర్నమెంట్ ఫైనల్‌కు చేరుకుంది. టోర్నమెంట్ విజేత కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది. ఐసీసీ నాకౌట్ దశల్లో రెండు జట్ల మధ్య గత రికార్డులు న్యూజిలాండ్‌కు అన్ని ఫార్మాట్లలో స్పష్టమైన ఆధిక్యాన్ని ఇస్తున్నాయి.

ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ రికార్డును మనం పరిశీలిస్తే, నాలుగు సార్లు తలపడ్డాయి. ఇందులో బ్లాక్‌క్యాప్స్ మెన్ ఇన్ బ్లూపై 3-1 ఆధిక్యంలో నిలిచింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019, 2023 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్, 2021 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉన్నాయి. భారత జట్టు సాధించిన ఏకైక విజయం ఇటీవలి మ్యాచ్ అయిన 2023 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్‌లో వచ్చింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో క్రిస్ కైర్న్స్ చేసిన మ్యాచ్ విన్నింగ్ సెంచరీతో 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే మ్యాచ్‌లో భారత్‌ను ఓడించడం ద్వారా న్యూజిలాండ్ తొలి ఐసీసీ టైటిల్‌ను గెలుచుకుంది. 2021లో చరిత్రను పునరావృతం చేసింది. ఫైనల్‌లో భారతదేశాన్ని ఓడించి, రెండవ ట్రోఫీని గెలుచుకుంది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన 119 వన్డే మ్యాచ్‌లలో భారత్ 61 మ్యాచ్‌లలో విజయం సాధించగా, న్యూజిలాండ్ 50 మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఒక వన్డే మ్యాచ్ టై కాగా, 7 మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి. రాబోయే టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను ఓడించిన వెంటనే భారత జట్టు చారిత్రాత్మక ఘనతను సాధిస్తుంది. నిజానికి, ఇది భారతదేశానికి మూడవ ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ అవుతుంది. ఈ ఐసీసీ ఈవెంట్‌ను మూడుసార్లు గెలుచుకున్న ప్రపంచంలోనే తొలి జట్టుగా అవతరిస్తుంది.

మొదటిసారిగా, భారత జట్టు 2002లో శ్రీలంకతో కలిసి ఉమ్మడి విజేతగా ప్రకటించారు. ఆ తర్వాత, ఎంఎస్ ధోని కెప్టెన్సీలో, భారత జట్టు 2013 లో ట్రోఫీని అందుకుంది. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అత్యంత విజయవంతమైన జట్లు ఆస్ట్రేలియా, భారత్. ఇవి చెరో రెండు టైటిళ్లను గెలుచుకున్నాయి. 1988లో షార్జా కప్ ఫైనల్లో రవిశాస్త్రి నేతృత్వంలోని టీమిండియా 42 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ను ఓడించింది. ఆ తరువాత 2000లో సచిన్, గంగూలీ బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించినా కివీస్ చేతిలో ఓటమి తప్పలేదు.

2005లో ముక్కోణపు వన్డే సిరీస్ లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఫైనల్లో కివీస్ చేతిలో భారత్‌కు ఓటమి తప్పలేదు. ఆపై చివరగా 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లో భారత్ ను ఓడించి కివీస్ టైటిల్ ఎగరేసుకుపోయింది. ఈసారి ఎలాగైనా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ పై విజయం సాధించి మూడున్నర దశాబ్దాల రికార్డును బ్రేక్ చేయాలని ఉవ్విళ్లూరుతోంది. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉండటం.. బౌలింగ్ లో షమీ, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి వికెట్ల వేట కొనసాగిస్తూ ఫైనల్ ఓటములకు కివీస్ మీద భారత్ ప్రతీకారం తీర్చుకునే ఛాన్స్ ఉంది. అక్షర్ పటేల్, రాహుల్ అవసరమైన పరుగులు చేస్తున్నారు. ఫైనల్లో రోహిత్ కనుక 20 ఓవర్ల వరకు నిలబడితే భారత్‌కు తిరుగుండదు. కాగా పిచ్ స్వభావం కాస్త క్రిటికల్ కావడంతో టాస్ కీల కం కావచ్చు. మ్యాచ్ గడిచే కొద్దీ పిచ్ తీరు మారుతుంటుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఫైనల్ మ్యాచ్ కావడంతో ఛాన్స్ తీసుకునే పరిస్థితి లేదు. అందుకే జట్టులో మార్పులు అవసరమని క్రీడా నిపుణులు భావిస్తున్నారు.

ఇప్పటి వరకూ ఎక్కువ మంది స్పిన్నర్లతో ఆడినట్టు ఈసారి ఆడకపోవచ్చు. మరో పేసర్ కమ్ ఆల్‌రౌండర్ అవసరముంది. అందుకే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇవ్వాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు. రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, మొహమ్మద్ షమితో బౌలింగ్ విభాగం సిద్ధం కావచ్చు.

ఇక బ్యాటింగ్ ఆర్డర్ అలానే ఉండే అవకాశముంది. శుభమన్ గిల్ వరుసగా విఫ మౌతుండటం కాస్త ఆందోళన కల్గిస్తోంది. అయితే ఒకసారి ఫామ్‌లో వస్తే అతనికి తిరుగుం డదు. అందుకే ఫైనల్‌కు మరో అవకాశం ఇవ్వవచ్చు. ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ ఎప్పటిలానే అదే ఆర్డర్ కొనసాగిస్తారు. మిడిల్ ఆర్డర్‌లో కేఎల్ రాహు ల్, అక్షట్ పటేల్ ఉం డనే ఉంటారు. అంటే కేవలం బౌలింగ్ విభాగంలో ఒక్క మార్పు తప్ప మిగిలింది యధా త ధంగా ఉండవచ్చు.

అయితే దుబాయ్ పిచ్ స్పిన్ కు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో.. ఫైనల్ లో స్పిన్నర్లే కీలక పాత్ర పోషించే అవకాశముంది. స్పిన్నర్ల విషయంలో భారత్ కు దీటుగా ఉంది న్యూజిలాండ్. కాబట్టి రెండు జట్ల స్పిన్నర్ల మధ్య హోరా హోరీ పోటీ ఖా య ం వ ం నే లా కనిపిస్తోంది. ఈ ఛాంపి యన్స్ ట్రోఫీలో నలు గురు స్పిన్నర్లలో బరిలోకి దిగింది టీమిం డియా. అనువజ్ఞుడైన ఆల్ రౌండర్ జడేజా, క్రాఫ్టీ ఫింగర్ స్పిన్నర్ అక్షర్ పటేల్, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, లెఫ్ట్ ఆర్మ్ ప్రిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్‌తో బలంగా ఉంది. ఇప్పటివరకు జరిగిన మ్యాచులన్నింటిలోనూ ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను గట్టిగానే కట్టడి చేశారు మన స్పిన్నర్లు. అందుకే ఫైనల్ కోసం స్పిన్నే ప్రధాన అస్త్రంగా భారత జట్టు సిద్ధమైంది. రైట్ హ్యాండ్ బ్యాటర్లపై అక్షర్ పటేలా, రవీంద్ర జడేజా ఎక్కువ ప్రభావం చూపించారు. అక్షర్ విషయానికొస్తే 4 మ్యాచ్‌ల్లో 4.51 ఎకానమీతో 5 వికెట్లు దక్కించుకున్నాడు. పవర్ ప్లేలో తన లెఫ్ట్ హ్యాండ్ స్పిన్ తో బాగా ఎఫెక్ట్ చూపించాడు. జడేజా విషయానికొస్తే మధ్య ఓవర్లలో అద్భుతంగా రాణించాడు. ముఖ్యంగా సెమీఫైనల్ లో చాలా బాగా ఆడాడు. అతడు 4 మ్యాచ్‌ల్లో 4.78 ఎకానమీతో 4 వికెట్లు పడగొట్టాడు. లెగ్‌స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి.. తన మిస్టరీ స్పిన్‌తో రెండు మ్యాచ్‌ల్లో 4.55 ఎకానమీతో ఏడు వికెట్లు తీశాడు. గ్రూప్ దశలో కేవలం 42 పరుగులకే 5 వికెట్లు తీసి చెలరేగాడు. కాబట్టి ఇతడిని ఫైనల్ లో ఎదుర్కోవడం కివీస్ కు కష్టమే. చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ తప్ప ఇతర స్పిన్నర్లు అంతా ఓవర్‌కు ఐదులోపే పరుగులివ్వడం మంచి విశేషం. కుల్‌దీప్ 4 మ్యాచ్‌ల్లో 5.01 ఎకానమీతో 5 వికెట్లు తీశాడు. ఆఖరి ఓవర్లలో అతడు మంచిగా రాణించాడు. ఈ టోర్నీలోని ఆఖరి పది ఓవర్లలో ఎక్కువగా సేపు బౌలింగ్ చేసిన భారత స్పిన్నర్ అతడే కావడం విశేషం. 10.3 ఓవర్లలో 5.52 ఎకానమీ రేట్‌తో 4 వికెట్లు పడగొట్టాడు.



## విరాట్ కోహ్లీకి గాయం

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్ కు రంగం సిద్ధమైంది. ఈ ఫైనల్ లో భారత్ - న్యూజిలాండ్ తలపడున్నాయి. ఈ పోరులో టీమిండియా స్టార్స్ కోహ్లీ, రోహిత్ అదిరే ప్రదర్శన చేయాలని భారత క్రికెట్ అభిమానులంతా బలంగా ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఫ్యాన్స్ ను టెన్షన్ లో పడేసే బిగ్ న్యూస్ ఒకటి బయటకు వచ్చింది. భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి గాయమైనట్లు తెలిసింది. ఫైనల్ మ్యాచ్ కోసం విరాట్ ప్రాక్టీస్ చేస్తుండగా.. నెట్ బౌలర్ వేసిన బంతి తగిలి గాయం అయిందట. ఆ బౌలర్ సంధించిన బంతి నేరుగా విరాట్ కోహ్లీ మోకాలికి తాకినట్లు సమాచారం అందుతోంది. దీంతో వెంటనే విరాట్ కు ప్రైమరీ ట్రీట్మెంట్ ఇచ్చి బ్యాండేజీ వేశారట. ప్రస్తుతం ఈ విషయం గురించి ఇంగ్లీష్ మీడియాలో జోరుగా వార్తలు వస్తున్నాయి. అయితే విరాట్ కోహ్లీ నడవగలిగే పరిస్థితిలోనే ఉన్నాడని క్రికెట్ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఫైనల్ మ్యాచ్ లో ఎటువంటి ఇబ్బంది లేకుండానే కోహ్లీ ఆడతాడని అంటున్నారు. అయినప్పటికీ విరాట్ కోహ్లీకి గాయం అయిందనే విషయం తెలియగానే అభిమానులంతా కాస్త ఆందోళన చెందుతున్నారు. విరాట్ త్వరగా కోలుకుని ఫైనల్ మ్యాచ్ ఆడాలని, అద్భుత ప్రదర్శన చేసి భారత జట్టును విజయ తీరాలకు తీసుకెళ్లాలని ప్రార్థనలు చేస్తున్నారు. కాగా, ఫైనల్ మ్యాచ్ ను జియో హాట్ స్టార్ లో ఫ్రీగానే చూడొచ్చు. లేదంటే స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ 18 ఛానల్స్ లోనూ వీక్షించొచ్చు.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కోసం
# కివీస్ వ్యూహాలు

### స్పిన్ మ్యాజిక్ తో భారత్ ను దెబ్బకొట్టే ప్రయత్నం



ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత స్పిన్నర్లు ఎలా అయితే సత్తా చాటుతున్నారో కివీస్ స్పిన్నర్లు కూడా అలాంటి ప్రదర్శనే చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లోనూ కివీస్.. స్పిన్ మ్యాజిక్ తో భారత్ ను దెబ్బ కొట్టాలని చూస్తోంది. దీంతో తుది పోరు... ఇరు జట్ల స్పిన్నర్ల మధ్య పోరులా మారింది. మార్చి 9న దుబాయ్ వేదికగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ జరగనున్న నేపథ్యంలో.. ఈ ట్రోఫీలో కివీస్ స్పిన్నర్ల ప్రదర్శన ఎలా ఉంది, ఎలాంటి గణాంకాలు నమోదు చేశారు, గ్రూప్ మ్యాచ్‌లో కివీస్ స్పిన్నర్లను ఎదుర్కోవడంలో భారత్ జట్టు గెలిచినప్పటికీ.. ఒత్తిడిని బానే ఎదుర్కోంది. పైగా స్పిన్నర్ల అదిరే ప్రదర్శనతోనే రీసెంట్ గా భారత్ వేదికగా జరిగిన టెస్టు సిరీస్‌ను న్యూజిలాండ్ 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. అందుకే కివీస్ స్పిన్నర్లను ఈ ఫైనల్ మ్యాచ్ లో తేలిగ్గా తీసుకోలేం. వారిలో ఏక్ దమ్ ఫస్ట్ క్లాస్ స్పిన్నర్లు ఉన్నారు. ఫిలిప్స్, శాంట్నర్, బ్రాస్‌వెల్, ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర వంటి వారు ఉన్నారు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో ఫిలిప్స్ మినహా మిగతా కివీస్ స్పిన్నర్లు అయితే ఓవర్‌కు ఐదులోపే పరుగులివ్వడం విశేషం. శాంట్నర్ కేవలం 4.85 ఎకానమీ రేట్‌తో 7 వికెట్లు తీశాడు. అతడు బంతిని విపరీతంగా తిప్పకపోయినప్పటికీ.. బ్యాటర్లకు చుక్కలు చూపిస్తాడు. అతడు ఫైనల్ లో భారత్ కు పెద్ద సవాలే విసురుతాడని పలువురు అంచనా వేస్తున్నారు. రచిన్ తో కలిసి భారత బ్యాటర్లకు ఇబ్బందులు సృష్టిస్తాడని భావిస్తున్నారు. బ్రాస్‌వెల్ ఆఫ్‌స్పిన్‌తో అద్భుతంగా రాణిస్తున్నాడు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ పాకిస్థాన్ పిచ్‌లపై మెరుగ్గా రాణించాడు. ప్రస్తుత టోర్నీలో ఇప్పటి వరకు 4.43 ఎకానమీతో 6 వికెట్లు తీశాడు. వరుస సెంచరీలు బాదుతోన్న ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర 4.63 ఎకానమీతో 2 వికెట్లు పడగొట్టాడు. ఇక ఫిలిప్స్ 7.14 ఎకానమీతో 2 వికెట్లు పడగొట్టాడు.

# కేన్, మిచెల్ శాంట్నర్‌లతో జాగ్రత్త

- దుబాయ్ పిచ్‌పై శాంట్నర్ బాగా ప్రభావం చూపిస్తాడు
- రోహిత్ సేనకు దినేశ్ కార్తిక్ సూచన

గత కొద్ది రోజులుగా ఎంతో ఉత్కంఠగా సాగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ పోరు తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో ఆదివారమే ఈ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ అట్టాహాసంగా జరగనుంది. ఇక దుబాయ్ వేదికగా జరగనున్న ఈ హైవోల్టేజీ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ పోటీపడనున్నాయి. అయితే వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరిన టీమ్‌ఇండియా ఇప్పుడు ఎలాగైనా టైటిల్‌ను దక్కించు కోవాలనే కసితో బరిలోకి దిగనుంది. మరోవైపు, స్టార్ ప్లేయర్లతో న్యూజిలాండ్ టీమ్? బలంగా కనిపిస్తోంది. దీంతో మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయమంటూ క్రిడా విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తిక్ తమ జట్టుకు కీలక సూచనలిచ్చాడు. న్యూజిలాండ్?లోని కేన్ విలియమ్సన్, మిచెల్ శాంట్నర్‌లతో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు. టోర్నీలో ఇప్పటివరకు భారత్? ఆధిపత్యాన్ని కొనసాగించిందని, అయితే న్యూజిలాండ్ మాత్రం తమ టాప్ ఆర్డర్‌ను ముఖ్యంగా విలియమ్సన్‌ను తక్కువ అంచనా వేయొద్దంటూ పేర్కొన్నాడు. స్పిన్‌కు అనుకూలించే దుబాయ్ పిచ్‌పై శాంట్నర్ బాగా ప్రభావం చూపిస్తాడని, అతని బౌలింగ్‌లో టీమ్‌ఇండియా బ్యాటర్లు జాగ్రత్తగా ఆడాలని సూచించాడు. "నేను కేన్ విలియమ్సన్ విషయంలో చాలా ఆందోళన చెందుతున్నాను. ఎందుకంటే అతడు క్రీజులో పాతుకుపోయి మరీ మిడిల్ ఓవర్లలో చక్కగా బ్యాటింగ్ చేయగలడు. శాంట్నర్ నుంచి కూడా మనకు బాగానే ముప్పు ఉంది. దుబాయ్ పిచ్‌లు కూడా స్పిన్‌కు బాగా అనుకూలిస్తాయి. అందుకే శాంట్నర్ తన స్పిన్‌తో బ్యాటర్లకు అవకాశం ఇవ్వడు. వాళ్లను చాలా తెలివిగానే బోల్తా కొట్టిస్తాడు. అతడు మంచి కెప్టెన్ కూడా. విలియమ్సన్, టామ్ లేథమ్ వంటి పలువురు ప్లేయర్లపై కూడా తను ఎంతో నమ్మకం ఉంచాడు. న్యూజిలాండ్ టీమ్ కూడా చాలా బాగుంది. ఈ టోర్నమెంట్‌లో బెస్ట్ టీమ్ ఇదే. ఈ క్రమంలో భారత్ గెలవాలంటే అత్యుత్తమ జట్టైన న్యూజిలాండ్‌ను ఓడించాల్సి ఉంటుంది" అని దినేశ్ కార్తిక్ పేర్కొన్నాడు. ప్రెస్? ఎక్కువగా ఉండే నాకౌట్ మ్యాచ్‌ల్లో కివీస్‌కు మంచి రికార్డు చాలానే ఉందని డీకే మరోసారి గుర్తు చేశాడు. ఇదే ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ దశలో న్యూజిలాండ్‌ను ఓడించడం భారత్‌కు కలిసొచ్చే అంశమని ఆయన చెప్పుకొచ్చాడు.



### కెప్టెన్‌గా రోహిత్‌కు అదే లాస్ట్ మ్యాచ్ కన్ఫామ్!

# కొత్త వన్డే సారథి 'అతడే'

2027 వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా కొత్త జట్టును సిద్ధం చేయడంతో పాటు కొత్త సారథిని ఎంపిక చేయాలని బీసీసీఐ కసరత్తులు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్ న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్ తర్వాత రోహిత్ తన వన్డే కెప్టెన్సీకి రిజైన్ చేస్తాడని ప్రచారం సాగుతోంది. అయితే ఫైనల్ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా అతడు వన్డే సారథ్య బాధ్యతల నుంచి తప్పుకోవడం దాదాపుగా ఖాయమని టైమ్స్ ఆఫ్ ఇండియా తన కథనంలో పేర్కొంది. ఫైనల్ మ్యాచ్ తర్వాత రోహిత్ కెప్టెన్సీపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకుంటుందట. మరోవైపు ఈ తుది పోరు తర్వాత రోహిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తాడో లేదో ఇంకా స్పష్టత రాలేదు. కెప్టెన్సీకి బై చెప్పాక అతడు ఆటగాడిగా కొనసాగుతాడో లేదో అనే తీవ్రంగా చర్చ సాగుతోంది. ఇదే సమయంలో వన్డే కొత్త కెప్టెన్ పేరు కూడా తెరపైకి వచ్చింది.

**కొత్త కెప్టెన్ అతడే!**

యంగ్ ఓపెనర్ గిల్ నెక్ట్స్ టీమిండియా వన్డే కెప్టెన్ గా ఎంపికవుతాడని అని ప్రచారం సాగుతోంది. వన్డేలో అతడికి మంచి రికార్డే ఉంది. రీసెంట్ గానే అతడు వైస్ కెప్టెన్ గా కూడా నియమితుడయ్యాడు. గత నెలలో ఇంగ్లాండ్ పై మూడు మ్యాచుల వన్డే సిరీస్ లో గిల్ వైస్ కెప్టెన్ గా ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఇదే బాధ్యతలను కొనసాగిస్తున్నాడు. వన్డేల్లో తాత్కాలిక కెప్టెన్ గానూ వ్యవహరించాడు. టీ20ల్లో ఫుల్ టైమ్ కెప్టెన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు గిల్. అతడి సారథ్యంలో జింబాబ్వేపై ఐదు మ్యాచులో టీ20సిరీస్ లో 4-1తేడాతో భారత్ గెలిచింది. కాబట్టి కచ్చితంగా అతడు సారథిగా సరైన వాడని క్రికెట్ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# టాలీవుడ్‌కు జాన్వీ ఫుల్‌టైమ్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏకధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ – అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

# ఆ విషయంలో ఆలియా చాలా బెటర్



సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు ఆలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సినిమాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.





# పరిస్థితుల ప్రభావం అలా తప్పదు

## విడాకులపై స్పందించిన నిహారిక

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు యాంకర్‌గా ఇండస్ట్రీకి వచ్చి ఆ తర్వాత హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది. అయితే నిహారికకి ఒక్క సినిమా కూడా మంచి హిట్ అందించలేకపోయింది. ఇక నటిగా మంచి గుర్తింపు రావడం లేదని భావించిన నిహారిక నిర్మాతగా సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ మధ్య కమిటీ కుర్రాళ్లు అనే సినిమా చేయగా, ఈ మూవీ సూపర్ హిట్ అయింది. దీంతో ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు నిర్మాతగా మరి సినిమాలను కూడా నిర్మించాలని నిహారిక భావిస్తుంది. అయితే నిహారిక సినీ బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తి అయిన జొన్నలగడ్డ వెంకట చైతన్య అనే కుర్రాడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి పెళ్లి డెస్టినేషన్ వెడ్డింగ్ పద్దతిలో చాలా అట్టహాసంగా జరిగింది. అయితే వీరి పైవాహిక జీవితం రెండేళ్లకే ముగిసిపోయిందని చెప్పాలి. పెళ్లైన రెండు సంవత్సరాలకి విడాకులు తీసుకుని ఎవరి దారులు వారు చూసుకున్నారు. విడాకుల ప్రకటన తర్వాత వీరి విడాకులకి కారణం ఏమై ఉంటుందా అని పలువురు పలు రకాల చర్చలు జరిపారు. అయితే విడాకులు తీసుకున్న అనంతరం నిహారిక తిరిగి సినిమా ఇండస్ట్రీలో బిజీగా గడుపుతుంది. హీరోయిన్‌గా మంచి హిట్ కొట్టాలనే కసితో ఉంది. తాజాగా నిహారిక తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. సెలబ్రిటీ హొదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ అమ్మాయికైన బాధాకరమైన అనుభవం అంటూ నిహారిక స్పష్టం చేసింది. పెళ్లి బంధంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎవరు కూడా విడాకుల గురించి ఆలోచించరు. కొన్ని సార్లు కొన్ని పరిమాణాలు వేరుగా ఉండడం, పరిస్థితులు అదుపు తప్పడం వలన కష్టమైన నిర్ణయాలు తీసుకోవల్సి ఉంటుంది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉందని నిహారిక పేర్కొంది. గతంలో చాలా సందర్భాల్లో విడాకుల గురించి స్పందించడానికి ఇష్టపడని నిహారిక ఇప్పుడు మాత్రం భిన్నంగా కామెంట్స్ చేసింది. ఇక నిహారిక వయస్సు 31 ఏళ్లు అని తెలుస్తుండగా, ఆమె త్వరలో రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది.

# జటాధరలో సోనాక్షి సిన్హా

తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్దమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.



# నటి రన్యారావు శరీరంపై గాయాలు

బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టైన నటి రన్యారావు వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ప్రస్తుతం రన్యా రావు డీఆర్ఐ కస్టడీలో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ఆమెను విచారిస్తున్నారు. ఈ క్రమంలో నటికి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కళ్ళు వాచి, ముఖంపై గాయాలతో ఫొటో వైరల్‌గా మారింది. దీంతో కస్టడీలో ఆమెపై అధికారులు దాడి చేసి ఉంటారని చర్చ జరుగుతోంది. దీనిపై మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ శుక్రవారం నటి వైరల్ చిత్రంపై స్పందించింది. ఈ అంశంపై ఎవరైనా అధికారికంగా ఫిర్యాదు దాఖలు చేస్తే విచారణ చేపట్టనున్నట్లు పేర్కొంది. లేదంటే దర్యాప్తు నిర్వహించడానికి కమిషన్‌కు అధికారం లేదని పేర్కొంది. 'నటి ఒంటిపై గాయాల విషయంలో ఎవరైనా మాకు ఫిర్యాదు చేయాలి. లేదంటే మహిళా కమిషన్ దర్యాప్తు నిర్వహించడానికి అధికారం లేదు' అని కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి చౌదరి అన్నారు. అయితే, నటి ఒంటిపై గాయాల అంశంపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ స్పందించింది. ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. అయితే దుబాయ్‌కి వెళ్లడానికి చాలాకాలం ముందే తనకు ఈ గాయాలు అయ్యాయని నటి తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో అవసరమైన వైద్య సాయం అందించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించినట్లు చెప్పారు. రన్యా రావు దుబాయ్ నుంచి రూ.14 కోట్లకు పైగా విలువైన బంగారం స్మగ్లింగ్ చేస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెను అరెస్ట్ చేసిన అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఎస్) అధికారులు లావెల్లె రోడ్‌లోని ఆమె ఇంటిలో సోదాలు నిర్వహించగా రూ.2.06 కోట్ల విలువైన బంగారు నగలు, రూ.2.67 కోట్ల నగదు పట్టుబడ్డాయి. దీంతో పట్టుబడిన మొత్తం నగదు, బంగారం విలువ 17.29 కోట్లుగా అధికారులు నిర్ధారించారు. విచారణలో భాగంగా రన్యారావు కీలక విషయాలు వెల్లడించింది. తాను దుబాయ్ నుంచి 17 బంగారు కడ్డీలను తీసుకుని వచ్చినట్టు ఆమె రెవెన్యూ అధికారులకు తెలిపింది. తాను దుబాయే కాక మధ్య ప్రాచ్య, యూరప్, అమెరికా, సౌదీ అరేబియా దేశాలు పర్యటించినట్టు తెలిపింది. ఈ ప్రయాణాల కారణంగా ప్రస్తుతం అలసిపోయానని, తనకు కొంత విశ్రాంతి కావాలని ఆమె కోరింది. తన తండ్రి కేఎస్ హెగ్డేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారి అని, తన భర్త జతీన్ హుక్కేరి ఆర్కిటెక్ట్ అని వివరించింది. తన విచారణ అంతా సక్రమంగానే సాగుతున్నదని, ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగానే తాను ఈ ప్రకటన ఇస్తున్నానని తెలిపింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463